# వచ్చే ఏడాది పోలవరం పూర్తి కావాల్సిందే

**పర్యాటకంగా పోలవరం ప్రాంతం అభివృద్ది**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,** వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధిపై తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు సహా పరిసర ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపై ఇరిగేషన్ శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన కీలకంగా చర్చించారు.

ఈ మేరకు ప్రాజెక్టు పనులకు అనుబంధంగా పర్యాటక పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పోలవరం నుంచి ఎగువన ఉన్న భద్రాచలం సమీపం వరకు పర్యాటక అభివృద్ధిపై అధికారులతో కీలక చర్చ జరిపారు. ఏపీ పరిధిలో గోదావరి నదికి, ప్రాజెక్టుకు ఇరువైపులా పర్యాటక అభివృద్ధిపై దిశానిర్దేశర చేశారు. సమృద్ధిగా నీటి వనరులు, పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో పోలవరం మంచి పర్యాటక కేంద్రంగా నిలిచే అవకాశం ఉందని అధికారులకు సీఎం తెలిపారు. పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక రంగంలోనూ పోలవరం ఖ్యాతిని చాటేలా ప్రణాళిక ఉండాలని అన్నారు.




RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 06 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 10 జులై 2026 - 16 జులై 2026 | పేజీలు : 8 | వెల 5-00


# సమాజంలో మానవత్వం మంటగలిసిపోతుందా..?

- చట్టాలు క్రూరమృగాలకు చుట్టమా?
- సమాజంలో మహిళలకు చిన్నారులకు రక్షణ ఉందా?
- క్రూరమృగల్లా మారుతున్న కాముందులు
- సమాజంలో మహిళలు చిన్నారులు పై పెరుగుతున్న లైంగిక దాడులు
- సమాజానికి సిగ్గుచేటైన ఘటనలు
- నెరస్థలపై కఠిన చర్యలు వేగంగా తీసుకోవాలని ప్రజలు
- సంఘటన జరిగిన రోజే చర్యలు తీసుకునే చట్టాన్ని తీసుకుని వస్తే ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానిస్తున్న ప్రజలు
- కుటుంబ సభ్యులు, సైతం చిన్న బిడ్డలు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- బాధితులకు ఘటన జరిగిన రోజే న్యాయం జరిగే విధంగా చట్టం రూపుధించాలని కోరుతున్న ప్రజలు

**సమాజంలో ఎక్కడ చూసినా మహిళలు పై చిన్న పెద్ద తేడా లేకుండా లైంగిక దాడులు లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయి అన్నది అక్షర సత్యం. సమాజంలో మానవ మృగాలు వీరంగం సృష్టిస్తూ సమాజం సిగ్గుపడేలా వ్యవహరిస్తున్నారు. వచ్చే కాలం కన్నా గడిచిపోయినా కాలం గొప్పగా ఉండేది అన్నది అక్షర సత్యం. యూట్యూబ్, ఫెసుబుక్, ఇన్స్టాగ్రామ్ లు వచ్చి బిడ్డలు కొంప ముంచుతున్నాయి అనడంలో సందేహం లేదు. యువకుడికి 12 సం!! నిండితే చాలు కమాకొరికాలు పట్టుకుని వచ్చి వెతుకులాట ప్రారంభిస్తున్నారు. సోషల్ మీడియా ను చూసి యువత పక్క దోవ పడుతుంది అన్నది ప్రజల వ్యాఖ్య. క్రూరమృగాల కంటికి కనబడితే చాలు అమ్మ కాదు అక్క కాదు చెల్లి కాదు క్రూరమృగాల కళ్ళు కామం మూసుకుని వెంట పడి, వేధించి, లొంగకుండా వుంటే బలవంతంగా లైంగిక దాడులకు పాల్పడుతున్నారు మానవ మృగాలు. వివరాల్లోకి వెళ్తే......**

ఎడిటర్(మీతీర్పు):ఒక ఆడ బిడ్డ తండ్రి తన కుమార్తె ను పాటశాలకు,కళాశాలకు పంపితే క్షేమంగా వస్తుంది అనే నమ్మకం లేదు. ఒక భార్య ను భర్త బయటకు పంపితే తిరిగి వస్తుంది అనే నమ్మకం అసలు లేదు. నేటి సమాజంలో క్రూరమృగాలకు కళ్లెం పడుతుందా అంటే అది లేదు .మనకు వుండే చట్టాలు క్రూరమృగాలకు చుట్టం లా ఉన్నాయి తప్ప క్రూరమృగాలకు వెంటనే శిక్షపడే అవకాశం లేదు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని భావిస్తున్న చట్టాలు సహకరించడం లేదు అన్నది అక్షర సత్యం. ఘటన జరిగిన రోజే లోలోన మదనపడే అధికారులు అయ్యా పాపం మృగాలను కాల్చివేత చేయాలని వారి మనసులో వున్న పాపం అధికారులు ఏమి చేయలేని పరిస్థితి. కారణం కఠిన చట్టాలు లేకపోవడం. అధికారులకు మానవత్వం ఉంటుంది అధికారులు మనుషులే కాదా. అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకుని అమలు చేస్తున్న ఎక్కడో ఒక దగ్గర నిత్యం సంఘటన జరుగుతూనే వుంది. మీడియా సైతం ఘటన జరిగిన రోజు మాత్రం హడావుడి చేస్తుంది తప్ప రెండవ రోజు ఆ ఘటన గురించి ప్రస్తావన ఉండదు అన్నది ప్రజల నుంచి వస్తున్న ఆరోపణ. చట్టాలను రూపుంధించేది పార్లమెంట్ .మన

➤ మిగతా 2వ పేజిలో..




## కావలి ఎమ్మెల్యేపై టీడీపీ యువ నేత హర్ష

# సంచలన ఆరోపణలు..

- టీడీపీ కార్యకర్తలపై కేసులు... వైసీపీ నేతలకు అండదండలా?
- పార్టీ కోసం 28 కేసులు ఎదుర్కొన్నా... సొంత ప్రభుత్వంలోనే వేధింపులు" అంటూ ఆవేదన




**మీతీర్పు(కావలి):**

కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిపై నెల్లూరు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పైడి హర్ష తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేడు విలువ లేకుండా కుల వివక్షత పెరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తమ సొంత పొలంలో మట్టి చదును చేసుకునేందుకు మట్టి తీసినా తమపై కేసులు నమోదు చేస్తున్నారని, అదే సమయంలో వైఎస్సార్‌సీపీకి చెందిన వారు ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దీనిని బట్టి వారికి అధికార అండదండలు ఉన్నాయనే విషయం స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.గతంలో నాపై 28 కేసులు నమోదు చేసి, రౌడీషీటర్ ఓపెన్ చేసినా పార్టీ మారకుండా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి ముందు విషం తాగి అయినా మా పార్టీని గెలిపించుకోవాలని ప్రాణాల సైతం లెక్క చేయలేదన్నారు. అయితే ఇప్పుడు మా ఎమ్మెల్యే బిసి, ఎస్సీ,ఎస్టీ లీడర్స్ ను అనిచవేతకు గురిచేస్తున్నారని వాపోయారు. గతంలో టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడిన సుకుమార్ రెడ్డికి ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు అనుమతులు కల్పించి రక్షణ కల్పిస్తున్నది ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. అలాగే పార్టీకి ఓటు వేయని వారికి, గతంలో వైఎస్సార్‌సీపీకి పనిచేసిన

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

# పూర్తిగా విఫలం..

**మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్**




**మీతీర్పు(కావలి):**

దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై అలాగే ప్రాంతీయ రాజకీయాలపై ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రామాలయ గత 12 ఏళ్లుగా సాగుతున్న మోడీ పరిపాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధి ఏమీ లేదని చింతా మోహన్ విమర్శించారు. ఎన్నికలకు ముందు అయోధ్యలో రామాలయం నిర్మిస్తామని, మంచి పరిపాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. రామాలయ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ప్రతి ఇల్లు, గ్రామం,కోటీశ్వరుల నుంచి వేల కోట్ల రూపాయల చందాలు వసూలు చేశారన్నారు. అయితే ఈ వసూలైన నిధుల్లో దాదాపు 75 శాతం మేర అవినీతి జరిగిందని ఉత్తరప్రదేశ్ ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తిరుపతి లడ్డు వ్యవహారంలో స్వల్ప లోపం జరిగిందనే నెపంతో సిబిఐ విచారణకు ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం, వేల కోట్ల రామాలయ నిధుల అవినీతిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ నిధుల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. అంతర్జాతీయ అంశాలపై మాట్లాడుతుండగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణల్లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడుల వల్ల దాదాపు 20 వేల మంది చిన్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలన్నీ ఈ దాడులను ఖండిస్తున్నప్పటికీ భారత విదేశాంగ శాఖ గానీ ప్రధాని మోడీ గానీ అక్కడ జరిగింది తప్పని చెప్పలేకపోవడం

➤ మిగతా 2వ పేజిలో..

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# కావలి ఎమ్మెల్యేపై టీడీపీ యువ నేత హర్ష సంచలన ఆరోపణలు..

**మొదటిపేజీ తరువాయి..** వారికి ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తున్నారని ఆరోపించారు.టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఉరి వేసి తొలిగించిన అవమానించిన ఘటనలోనూ, దళిత యువకుడు కరుణాకర్ మృతికి కారణమని ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు జగదీశ్వర్ రెడ్డిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు.కావలిలో గ్రావెల్, ఇరిగేషన్ సంబంధిత వ్యాపారాలన్నీ ఎమ్మెల్యే బావమరిది సామంతల కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారని ఆరోపించిన పైడి హర్ష, తాను ఎలాంటి అక్రమ వ్యాపారాలు చేయలేదని స్పష్టం చేశారు.పార్టీ కోసం పోరాడి గత ప్రభుత్వంలో కేసులు, రౌడీషీట్‌ను ఎదుర్కొన్న నేను..నేడు సొంత ప్రభుత్వంలోనే కేసులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు.దళితులపై కుల వివక్ష చూపుతున్నారని ఎమ్మెల్యేపై ఆరోపించిన ఆయన, తనకు జరుగుతున్న అన్యాయంపై పార్టీ అధిష్ఠానానికి ఇప్పటికే ఫిర్యాదు చేశానని, కావలిలో పార్టీ గాడి తప్పుతోందనే అంశాన్ని కూడా అధినాయకుల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.ఎన్ని కుట్రలు జరిగినా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తెలుగుదేశం పార్టీతోనే ఉంటాయని పైడి హర్ష స్పష్టం చేశారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం..

**మొదటిపేజీ తరువాయి..** విచారకరమన్నారు.రాష్ట్రంలో సుదీర్ఘ కాలం సిఎంగా చేసిన చంద్రబాబు నాయుడు పరిపాలనపై ప్రజలు తీవ్ర విరక్తితో ఉన్నారని చింతా మోహన్ పేర్కొన్నారు. టీవీల్లో రోజూ అభివృద్ధి జరుగుతోందని ప్రచారం చేస్తున్నారు. కానీ నేను రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో పర్యటించాను, ఎక్కడా ఆ అభివృద్ధి కనిపించలేదు అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆయనపై 11 కేసులు పెట్టారని, గతంలో తమిళనాడులో జయలలిత విషయంలోనూ ఇలాగే జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత పాలకుల వైఫల్యాల నేపథ్యంలో, వచ్చే 2029 ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం అత్యంత దయనీయంగా ఉందన్నారు.దళిత క్రైస్తవులు, దళితులు కాంగ్రెస్ పార్టీని వీడటం వల్లే నేడు సమాజంలో ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, వారి హక్కుల కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని చింతా మోహన్ స్పష్టం చేశారు.

## ఇంధన భద్రత లక్ష్యంగా జైశంకర్ గల్ఫ్ పర్యటన

### వివరాలు వెల్లడించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, :** భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల గల్ఫ్ ప్రాంతంలోని నాలుగు దేశాలలో జరిపిన పర్యటనలో 'ఇంధన భద్రత' అత్యంత కీలకమైన అంశంగా నిలిచిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో పాటు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై కూడా విస్తృత చర్చలు జరిగాయని పేర్కొంది. మంగళవారం ఢిల్లీలో జరిగిన వారంతపు మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ పర్యటనలకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ఈ నెల ప్రారంభంలో విదేశాంగ మంత్రి ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్ దేశాలలో పర్యటించి, ఆయా దేశాల అగ్రనాయకత్వంతో, తన సహచర మంత్రులతో విస్తృతస్థాయి చర్చలు జరిపారని వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాల పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది.. భారతదేశ ఆర్థిక ప్రగతికి అత్యంత కీలకమైన చమురు, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవడానికి, అంటే 'ఇంధన భద్రత'ను కాపాడుకోవడానికి ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై14 :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్యూరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్ఓలకు వెంటనే అందజేసి మీ యొక్క అమూల్యమైన ఓటుహక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బిఎల్ఓలు అందజేసిన ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పూరించి, ఫోటోలను అతికించి బిఎల్ఓలకు అందించాలని సిఇఒ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటర్ సంతకం, తేదీతో పాటు బిఎల్ఓల సంతకం ఉండేలా చూసుకోవాలని సూచించారు. బిఎల్ఓలు ఓటర్లకు అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బిఎల్ఓలకు ఇవ్వాలని, మరొకటి ఓటర్ భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో ఓటర్ వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అటువంటి వివరాలను లేకపోయిన ప్రస్తుత వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్ఓలకు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం3,38,26,448 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,66,70,610 మంది

ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించారు. సర్ ప్రక్రియ జూన్ 25 నాడు ప్రారంభమైందని, మరో పది రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుందని, ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు.

# సమాజంలో మానవత్వం మంటగలిసిపోతుందా..?

**మొదటిపేజీ తరువాయి..** పార్లమెంట్ కఠిన చట్టాలను తీసుకుని వస్తే అగాయత్యాలకు అడ్డుపడే అవకాశం ఉంటుంది.అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చే విధంగా చట్టాలను రూపందిస్తే నరరూప రాక్షసుల ఆగడాలకు అడ్డుపడే అవకాశం ఉంటుంది. అధికారులు సైతం చర్యలు తీసుకునే సమయంలో వాడు మన వాడు కొంచెము చూసి పొండి అనే నాయకులు ఉన్నంత కాలం క్రూరమృగాలకు శిక్ష పడే అవకాశాలు తక్కువ. గడిచిపోయినా కాలం లో తప్పు చేసిన వాడు పోలీస్ స్టేషన్లో అడుగుపెట్టాలి అంటే గడగడా వణికి పోయేవాడు. నేటి కాలం లో తప్పు చేసిన వాడు దర్జాగా పోలీస్ స్టేషన్లో కుర్చీని నేను పాలన నాయకుడు తాలూకా నేను పాలన మీడియా ప్రతినిధికి చెందిన వాడిని అంటూ స్వేచ్ఛ గా తప్పులు చేస్తున్నాడు. అగాయత్యాలకు పాల్పడిన వాడిని అదే రోజు కనిపించిన వెంటనే చర్యలు తీసుకుంటే అగాయత్యాలకు పాల్పడిలి అంటే పక్కవాడికి భయం కలగాలి.. మహిళలు భద్రత సమాజం బాద్యత అనే కోణంలో సమాజం ఆలోచించే విధంగా చట్టాలను ప్రభుత్వం రూపుధించాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నారుల పై అగాయత్యాలకు పాల్పడిన వెంటనే వాడి మర్మగం సమాజం ముందు కొస్తే పక్కవాడు చిన్నారులు జోలికి పోవాలి అంటే బయపడాలి.పోలీస్ అధికారులకు సైతం స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం ఇస్తే పోలీస్ అధికారులు సైతం బాధ్యతతో విధులు నిర్వహిస్తారు. పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని భావిస్తే ఏ నాయకుడు ఆగ్రహానికి గురి కావాల్సివస్తుందో అని భయబ్రాంతులకు గురి అవుతున్నారు. బయపెట్టవల్సిన పోలీస్ అధికారులు ఏనాడు అయితే భయం అనే పదాన్ని పోలీస్ అధికారులు వదిలేసి స్వేచ్ఛ గా విధులు నిర్వహిస్తారో ఆనాడు మహిళలుకు స్వేచ్ఛ లభిస్తుంది అనడంలో సందేహం లేదు.తల్లిదండ్రులు సైతం బిడ్డలు గురించి ఆలోచించే సమయం దగ్గర పడింది. ముక్యంగా బిడ్డలను సోషల్ మీడియా(ఫెస్ బుక్, ఇనస్ట గ్రామ్, యూట్యూబ్)లకు దూరంగా ఉంచడం, దుస్తులు విషయంలో పద్ధతి గా చూడండి, సమాజం గురించి నేర్పడం,మంచిని నేర్పించడం, చెడుకు దూరంగా ఉంచడం ఇలా చేస్తే కొంతలో కొంత మేలు జరిగే అవకాశం ఉంది..




# ఐదేళ్ళ వైసిపి పాలనలో 270మంది మత్స్యకారుల మృతి

### ప్రకృతి వైపరీత్యాలతోనూ అనేక మంది మృత్యువాత

### వాటికి జగన్‌ను తాము ఏనాడూ బాధ్యులను చేయలేదు

### జగన్ విశాఖ పర్యటనపై మండిపడ్డ మంత్రి అచ్చన్న

**అమరావతి, జూలై14 :** ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి అనేక మంది మత్స్యకారులు చనిపోయారని, విపత్తుల కారణంగా మొత్తం 270 మంది మృతిచెందారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అయితే, జగనే వారిని చంపేశారని అంత అవివేకంగా తాము మాట్లాడమని అన్నారు. నాడు మృతిచెందిన 270 మందిలో ఏ ఒక్క కుటుంబాన్ని ఇప్పటివరకు ఎందుకు పరామర్శించలేదని జగన్‌ను మంత్రి అచ్చెన్న ప్రశ్నించారు. విశాఖలో పర్యటించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మొసలి కన్నీరు కాలర్చడంపై అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం అయ్యారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..'గొడ్డలి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నేడు విశాఖ పర్యటనకు వెళ్లారు. మీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టాడు. వైద్యం చేయించకపోవడంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఆ వ్యక్తిని పలకరించడానికి వెళతావేమో అనుకున్నా. గొడ్డలి పార్టీ అబద్దాల పునాదులపై పుట్టింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల విశాఖలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. అలాంటి విపత్తుల సమయంలో వెంటనే స్పందించి వారి ప్రాణాలు కాపాడే చరిత్ర సీఎం చంద్రబాబు నాయుడిది. ప్రభుత్వం వెంటనే స్పందించినా సాంకేతిక కారణాల వల్ల మత్స్యకారుల బోటు ఎక్కడ మునిగిపోయిందో తెలియక కాపాడలేకపోయాం అన్నారు. నెల 4వ తేదీన ఉదయం 10:30 గంటలకు బోటు గల్లంతైనట్లు మాకు సమాచారం అందింది. ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేశాం. విపత్తు వచ్చినప్పుడు ట్రాన్స్‌పాండర్‌ను నొక్కితే సమాచారం తెలుస్తుంది. ట్రాన్స్‌పాండర్‌ను నొక్కిన వెంటనే వారు ఏ ప్రాంతానికి వెళ్లారో తెలుసుకుని, 11:30 గంటలకు కోస్ట్ గార్డ్, నేవీకి సమాచారం ఇచ్చి ఆపరేషన్ ప్రారంభించాం. నేడు కిలోమీటర్లకు, నాటికల్ మైళ్లకు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారు. 11 నాటికల్ మైళ్ల దూరంలో సంఘటన జరిగింది. వెంటనే మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి బాధిత కుటుంబసభ్యుల వద్దకు, పోర్టు వద్దకు పంపాం. 30 ఏళ్లుగా ఏ సంఘటన జరిగినా వెంటనే అక్కడ ఉండే వ్యక్తి అచ్చెన్నాయుడు. నీ పాలనలో 270 మంది చనిపోతే కనీసం పరిహారం ఇవ్వలేదు. వైసీపీ అధికారం కోల్పోయాక ఎన్డీఏ ప్రభుత్వం ఆ పరిహారం ఇచ్చింది. మీకు తల్లి లేదు, చెల్లి లేదు, బాబాయి లేరు.. అందర్నీ చంపేస్తావు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మీ మంత్రి (సీదిరి అప్పలరాజు) నాడు మాట్లాడారు. మీ మాజీ మంత్రి కుమారుడు ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతోనే దానయ్య చనిపోయారు. వెంటనే ఆస్పత్రిలో చేర్చి ఉంటే దానయ్య బతికేవారు. మేము మాత్రం గల్లంతైన ఏడుగురిలో ఓ మత్స్యకారుడిని సురక్షితంగా కాపాడాం. ఆస్పత్రికి తరలించి మంచి చికిత్స అందించాం. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను నమ్మేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని మంత్రి అచ్చెన్న చెప్పుకొచ్చారు.

## విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు

### పాఠశాల యాజమాన్యాలకు భద్రతపై అవగాహన

### విపత్తు సంసిద్ధతపై తెలియచేసిన అగ్నిమాపక శాఖ

**హైదరాబాద్, జూలై14 :** విద్యాసంస్థల్లో అగ్నిమాపక, ప్రాణ భద్రతను మరింత మెరుగుపరిచే నిరంతర ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు / సివిల్ డిఫెన్స్ శాఖ, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ సహకారంతో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పాఠశాల యాజమాన్యాల కోసం అగ్నిమాపక భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమాన్ని తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు / సివిల్ డిఫెన్స్ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ ప్రారంభించారు. బేసిక్ ఎలిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ నిష్ఠాలా సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలకు చెందిన 500 మందికి పైగా పాఠశాల యజమానులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, సీనియర్ అడ్మినిస్ట్రేటర్లు పాల్గొన్నారు. భలో మాట్లాడిన డైరెక్టర్ జనరల్, అగ్నిమాపక భద్రత అనేది కేవలం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాదని, ప్రతి చిన్నారిని తమకు అప్పగించిన విద్యాసంస్థలపై ఉన్న నైతిక బాధ్యత అని అన్నారు. పాఠశాల యాజమాన్యాలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, అగ్నిమాపక రక్షణ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించడం, మాక్ డ్రిల్స్ నిర్వహించడం, విద్యార్థులు, సిబ్బందిలో నిరంతరం అవగాహన కల్పించడం ద్వారా అగ్నిమాపక భద్రతను పాఠశాల పరిపాలనలో అంతర్భాగంగా మార్చాలని సూచించారు. అంశం తీవ్రతను వివరించేందుకు దేశంలోని పలు పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాల్లో జరిగిన ప్రధాన అగ్నిప్రమాదాల కేసు అధ్యయనాలను డైరెక్టర్ జనరల్ వివరించారు. నిర్లక్ష్యం, సరిపడని అగ్నిమాపక భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితులకు సరైన సంసిద్ధత లేకపోవడం వల్ల చిన్నారుల ప్రాణనష్టం సంభవించిన తీరును ఈ ప్రదర్శన స్పష్టంగా చూపించిందన్నారు. దీంతో ప్రమాదాల నివారణ, ముందస్తు సంసిద్ధత, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు. కార్యక్రమంలో పాఠశాలల్లో అగ్నిమాపక భద్రతకు సంబంధించిన చట్టపరమైన వ్యవస్థ, తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం?1999లోని నిబంధనలు, పాఠశాల భద్రతపై గౌరవ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వివరించారు. తనిఖీల సమయంలో గుర్తించే సాధారణ అగ్నిమాపక లోపాలు, నివారణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులను సురక్షితంగా తరలించే విధానాలు, అగ్నిమాపక రక్షణ వ్యవస్థల నిర్వహణ, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో పాఠశాల యాజమాన్యాల బాధ్యతలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఇటీవల దేశంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థుల వసతి గృహాల్లో జరిగిన ప్రాణాంతక అగ్నిప్రమాదాల నేపథ్యంలో పాఠశాల హాస్టళ్లలో అగ్నిమాపక భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. పనిచేసే స్థితిలో ఉండే అగ్నిప్రమాద గుర్తింపు, అలారం వ్యవస్థలు, అడ్డంకులు లేని అత్యవసర నిష్క్రమణ మార్గాలు, సురక్షితమైన విద్యుత్ వ్యవస్థలు, క్రమం తప్పకుండ్గా ÷ర్ డ్రిల్స్ నిర్వహించడం, హాస్టల్ విద్యార్థులపై తగిన పర్యవేక్షణ, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు / సివిల్ డిఫెన్స్ శాఖ విద్యాసంస్థలతో కలిసి పనిచేస్తూ అగ్నిమాపక భద్రతపై అవగాహన పెంపొందించడం, విపత్తు సంసిద్ధతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా తెలంగాణలో ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించింది.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం: జూలై 14 :**

కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం జూలై 14**



కార్వేటి నగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం అమావాస్య సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు తేనె హరిద్రవం తో కూడిన అభిషేకం నిర్వహించారు. పుష్పాలు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉభయ దాతలుగా శ్రీరాముల దేవస్థానం ప్రధానార్చకులు శరవణ ప్రదీప్ , కార్వేటినగరం వాస్తవ్యులైన నరసింహులు నాటార్ నిర్వహించారు.ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్, కమిటీ సభ్యులు ఎర్రగోటి రాధాకృష్ణ యాదవ్, వినయ్ గోవింద్ స్వామి సెల్వి అమరావతి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నిరసనకు వెళ్లిన మండల ఉపాధ్యాయ బృందం



**కార్వేటి నగరం జూలై 14**

కార్వేటినగరం మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిత్తూరు కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ధర్నాకు బయలుదేరిన ఎస్టీయూ కార్వేటినగరం మండల బృందం వివిధ సంఘ నాయకులు హాజరయ్యారు.

## టిడిపి కార్యాలయంలో నేడు కుప్పం అర్బన్ సమావేశం

**కుప్పం,జులై 14 :**



కుప్పంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నేడు బుధవారం కుప్పం అర్బన్ పరిధి తెలుగుదేశం పార్టీ సమావేశం జరుగుతుందని పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. క్లస్టర్ ఇన్చార్జీలు, కో క్లస్టర్లు, యూనిట్ మరియు కో యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జీలు, కో బూత్ఇంచార్జీలు, వార్డ్ పార్టీ అధ్యక్షులు, కె ఎస్ ఎస్ లు, నామినేటెడ్ పదవుల్లోని వారు, వివిధ కమిటీల్లోని సభ్యులు, ఈ సమావేశం కు హాజరుకావాలని వెంకటేష్, నబీలు కోరారు.

# సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత

- **బీసీఎన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. బి.సి.నాగరాజ్**
- **మనవరాలు కుమారి తరుణి జన్మదిన సందర్భంగా కుప్పం ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో కుప్పం అన్నా క్యాంటీన్‌కు సేవా సామగ్రి.**

**కుప్పం,జులై 14 :**

బిసిఎన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి. సి. నాగరాజ్ మనవరాలు కుమారి తరుణి జన్మదిన సందర్భంగా మంగళవారం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. బిసిఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ కుమార్తె కుమారి తరుణి జన్మదినాన్ని పురస్కరించుకుని, సమాజ సేవా దృక్పథంతో కుప్పంలో నారా చంద్రబాబు నాయుడుఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నా క్యాంటీన్ కు అవసరమైన సామగ్రిని అందజేశారు. క్యాంటీన్ వినియోగదారులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తాగునీటి డిస్పెన్సర్,భోజన వడ్డన కోసం ప్లేట్లు, స్పూన్లు,అలాగే పాత్రల పరిశుభ్రత, హైజీన్ మరియు క్రిమిరహిత నిర్వహణ కోసం



స్టెరిలైజర్‌తో కూడిన వేడి నీటి హీటింగ్ యూనిట్లు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. సి. నాగరాజ్ మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుమారి తరుణి జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్లలో పరిశుభ్రత, ఆరోగ్యం, నాణ్యమైన సేవలకు అత్యంత ప్రాధాన్యం ఉందని, అందుకే పాత్రలను వేడి నీటితో శుభ్రపరిచి క్రిమిరహితంగా ఉంచేందుకు స్టెరిలైజర్‌తో కూడిన వేడి నీటి హీటింగ్ యూనిట్లను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు, కుప్పం ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ గంగాధరన్ అరుణ్ కుమార్,బిసిఎన్ విద్యాసంస్థల పీఆర్ఓ ప్రవీణ్ కుమార్, అన్నా క్యాంటీన్ సిబ్బంది, బిసిఎన్ విద్యాసంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కుమారి తరుణికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యాభివృద్ధితో, సమాజ సేవా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆశీర్వదించారు.

## రెవిన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించండి

**తాసిల్దార్ కు దేశం పార్టీ నేతలు ఫిర్యాదు**



**రామకుప్పం జూలై 14**

మండలంలో నెలకొన్న వివిధ రెవెన్యూ సమస్యలను సత్రం పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ నేతలు తాసిల్దార్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో రైతులు భూమి రికార్డులు, మ్యుటేషన్లు, అడంగల్, 1-బి పట్టాలకు సంబంధించి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ కామరాజు నాయక్ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద్ రెడ్డి నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ నరసింహులు జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు పట్టణారాయణాచారి మాజీ సర్పంచులు జయశంకర్ రామ్మూర్తి కస్తూరి పెరుమాళ్ క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణ్ సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ తాసిల్దార్ కౌలేష్ తదితరులు ఉన్నారు

## అర్హులందరికీ ఓటు హక్కు ఉండేలా కృషి చేయండి

**ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం టిడిపి ఇన్చార్జ్ పి. ఎస్. మునిరత్నం.**

**కుప్పం,జులై 14 :**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం విజ్ఞప్తి చేశారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ క్లస్టర్-10 పరిధిలోని సచివాలయాలు-3, 4లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా విధులను నిబద్ధతతో నిర్వహించిన బి ఎల్ ఓ ల సేవలను ఆయన అభినందించారు.ఆయన మాట్లాడుతూ, ఇప్పటికీ ఎవరి ఓట నమోదు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు చేయించుకోకుండా మిగిలి ఉంటే వెంటనే చేయించుకోవాలన్నారు . ప్రజా ప్రతినిధులు కూడా అధికారులకు ఈ విషయంలో సహకారం అందించాలని కోరారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం కమిషనర్ వి. శ్రీనివాసరావు, మాజీ కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్, టిడిపి నాయకులు రవి, రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్వేటి నగరం చెందిన పుష్ప సాయి అస్మిత బంగారు పథకాలు



**కార్వేటినగరం జూలై 14**

ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగిన 10వ ఆంధ్రప్రదేశ్ మాడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ ఛాంపియన్ షిప్ - 2026 రాష్ట్రస్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టి బాలికల అండర్-17 విభాగంలో కార్వేటినగరానికి చెందిన పుష్పసాయి, అస్మిత బంగారు పతకాలు సాధించారు. అండర్-13 బాలుర విభాగంలో రాకేష్‌కృష్ణ బంగారు పతకం, అండర్-13 బాలుర రిలే విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్-15 బాలుర విభాగంలో హేమకృష్ణసాయి రజతం సాధించగా, మహిళల విభాగంలో భవ్య, పురుషుల విభాగంలో శంకర్ రజత పతకాలను సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని మాడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, టెక్నికల్ డైరెక్టర్ కృష్ణయ్య అభినందించారు.

## పొలం పిలుస్తొంది..

**యాచవరం రైతులు కు అవగాహన.**

**ఏ. ఓ. వెంకట కిష్టయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం**




**మనుబోలు. 14.7.2026**

మనుబోలు లోని మనుబోలు-× రైతు సేవాకేంద్రం పరిధిలోని యాచవరం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి , మనుబోలు పి.వెంకట కృష్ణయ్య హాజరై మన ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీతో భూ సారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము , మరియు పిల్లి పెసరల ను సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు.ప్రస్తుత ఎల్ నినో వాతావరణ ప్రభావాన్ని అధిగమించేందుకు తక్కువ నీటితో పండే చిరు ధాన్యాలు , మరియు అపరాలను సాగుచేసుకోవాలని తెలిపారు. భూమినీ ఏదో ఒక పంట తో కప్పి ఉంచితే ఈ ఎల్ నినో ప్రభావాన్ని కొంతవరకు అధిగమించవచ్చునని అందుకోసం ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ విత్తనాల కిట్లను (పి. యం. డి. ఎస్. )వాడాలని సూచించారు. అనంతరం రైతుల పంట పొలాలను పరిశీలించి సాగు యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శివ, నీటి సంఘం అధ్యక్షులు పి. రామి రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు..

## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**కార్వేటి నగరం : జూలై 14 :**

కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోమలలో రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ

**సోమల, జులై 14 :**

ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో సోమల రైతు సేవా కేంద్రంలో మంగళవారం వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఆదేశాల మేరకు వి ఏ ఏ చాందిని రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వి ఏ ఏ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విత్తనాలను సరైన సమయంలో విత్తడం, నేల స్వభావానికి అనుగుణంగా సాగు పద్ధతులను పాటించడం, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, పంట సంరక్షణ చర్యలను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాలని రైతులకు సూచించారు. అలాగే వేరుశెనగ సాగులో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ అధికారులు సూచించే సలహాలను పాటించాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విత్తనాల పంపిణీ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.



నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించడం వల్ల సాగు పనులు సులభతరం అవుతాయని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సోమల సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్, చిన్నబాబు, మణి యాదవ్, వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల విఫలమయింది

- పేపర్ లీకేజీలు, రామ మందిరం స్కామ్ లు తప్ప అభివృద్ధి శూన్యం
- 2029 ఎన్నికలలో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు

**సూళ్లూరుపేట జూలై 14 మంగళవారం**
ఈ ప్రపంచంలో అన్ని దేశాలు అభివృద్ధి దిశగా దూసుకుపోతుంటే భారతదేశం లో మాత్రం ఆర్థిక విధ్వంసం, నీట్ పేపర్ లీకులు, రామ మందిరం కుంభకోణాలతో ఆర్థిక విధ్వంసం జరుగుతుందనే విషయం సామాన్య ప్రజల వరకు అర్థమవుతుందని, ఎన్డీఏ ప్రభుత్వాలు లేని రాష్ట్రాలపై కక్ష సాధింపు చర్యలపై రాహుల్ గాంధీ ఎండగడుతూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు, సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మావుడూరు వెంకటా చలపతి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్క పౌరుడు గళం విప్పాలని లేదంటే మన పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని తెలిపారు. విద్యా విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన అనేక చట్టాల వల్ల మన పిల్లలు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. విద్యార్థులు చనిపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించవా అని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనితీరు వల్ల ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్ లు నిర్వీర్యం అయిపోయాయని తెలిపారు. విద్యా విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని అధ్యక్షులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్(రా×=) ఓటర్ల డిజిటలైజేషన్ వల్ల ప్రజలలో తిరుగుబాటు మొదలవుతుందని తెలిపారు. సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి మాట్లాడుతూ 2029 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని కచ్చితంగా ఎర్రకోటపై జెండా ఎగరవేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు టౌన్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్వారీ గుంతలో గల్లంతయిన యువకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**వరదయ్యపాలెం :**
వరదయ్య పాలెం మండలం లోని మరదవాడ గ్రామం సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ఆదివారం ఈతకు వెళ్లిన బుచ్చినాయుడు కండ్రిగ నెలవాయి గ్రామం యువకుడు సుకుమార్ ఆదివారం గల్లంతు అవ్వడంతో పోలీసులు మూడు రోజులుగా శ్రమిస్తున్నారు అక్కడ ఏమి జరుగుతుంది అని సోమవారం నుండి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు గారితో మాట్లాడి ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేస్తూ అలాగే పుత్తూరు డీఎస్పీ రవి గారికి తగు సూచనలు సత్యవేడు సీఐ, బుచ్చినాయుడు కండ్రిగ సీఐ, వరదయ్య పాలెం, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై, తహసీల్దార్ లతో మాట్లాడుతూ నిరంతరం ఆకుటుంబ శోకం తీర్చాలని క్వారీ వద్దకు చేరుకొని పర్యవేక్షించి అవసరం అయితే గజ ఈత గాళ్లనీ తమిళనాడు నుండి అయిన పిలిపించి సుకుమార్ తల్లిదండ్రుల శోకం కాస్త అయిన తగ్గించాలని అధికారులకు సూచించారు..అలాగే సుకుమార్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కష్టపడుతుంది ఎలాగైనా బిడ్డను వెలికి తీస్తారని తెలుపుతూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు... ఈకార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బుచ్చినాయుడు కండ్రిగ టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, ,కన్నయ్య నాయుడు,రామనాథ్ వరదయ్య పాలెం మండలం సింగిల్ విండో చైర్మన్ నంద కిషోర్ రెడ్డి, కరుణాకర్ నాయుడు,ఎస్సి సెల్ అంబూరు బాల సుబ్రహ్మణ్యం, యువరాజ్,కోటి,బీజేపీ మండల అధ్యక్షుడు దిల్లీప్ రాయల్, సిద్దలయ్య, జనసేన శ్రీధర్, పిచ్చాటూరు టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఇలంగోవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కుప్పం డిపో, గ్యారేజ్ కమిటీ ఎన్నిక

**కుప్పం డిపో చైర్మన్ గా ఎం.జి. ప్రసాద్ కుమార్.**

**కార్యదర్శిగా జి.మునెప్ప ఎన్నిక.**



**కుప్పం,జులై 14**
కుప్పం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సంయుక్త సమావేశం, కుప్పంలోని ఏపీ ఎన్జీవో హోంలో ఎం ఎం యు ఏ జిల్లా అధ్యక్షులు ఎ.మోహన్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి కుప్పం డిపో గౌరవాధ్యక్షులు, కుప్పం మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి.సుదీర్,డిపో పరిశీలికులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, తిరుపతి జిల్లా కార్యదర్శి బి.యస్.బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.శ్రీకర్ రెడ్డి,జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.గణేష్, జిల్లా కార్యదర్శి ఆరణి ఉపేంద్ర, జిల్లా ప్రచార కార్యదర్శి కె.చిట్టెమ్మ హాజరై మార్గదర్శనం చేయడం జరిగింది.ఈ సమావేశంలో కుప్పం డిపో ఉద్యోగుల సమక్షంలో, రాష్ట్ర పరిశీలకులు బి.యస్ బాబు ఆధ్వర్యంలో కుప్పం డిపో, గ్యారేజ్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.కుప్పం డిపో చేర్మేన్ గా యం.జి.ప్రసాద్ కుమార్( సీనియర్ అసిస్టెంట్ ఎఫ్), డిపో అధ్యక్షులుగా ఈ.జయపాల్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా యస్.పి.నవీన్, డిపో కార్యదర్శి గా జి.మునెప్పను ఎన్నుకోవడం జరిగింది.గ్యారేజి చేర్మేన్ గా పి.రాజేష్ కుమార్, గ్యారేజ్ అధ్యక్షులు కె.దిలీప్ కుమార్, గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి.జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి గా జి.రహంతుల్లా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## జోనల్ పోటీలలో సత్తాచాటి గోల్డ్ మెడల్ సాధించిన లక్కనపల్లి దీపికా



**బైరెడ్డిపల్లి జులై14**
బైరెడ్డిపల్లి మండలంలోని లక్కనపల్లి కి చెందిన జలందర్,శారద ల కుమార్తె కె.జే.దీపికా పలమనేరు మండలం కెటిల్ ఫామ్ లో కల ఈమాస్విస్ పాఠశాలలో 9 వ తరగతి అభ్యసిస్తున్నది..ఈ నేపథ్యంలో సోమవారం ఆపాఠశాలలో జోనల్ క్రీడాపోటీలు కొనసాగింది.ఈ పోటీలలో గ్రామీణ ఆణిముత్యం దీపికా వాలీబాల్,బ్యాస్కెట్ బాల్ పోటీలలో సత్తాచాటి గోల్డ్ మెడల్ సాధించింది. గతంలో గుంటూరు,విజయవాడలాల్లో కొనసాగిన ఆటల పోటీలలో కూడా గోల్డ్ మెడల్ సాధించింది. దీపికా క్రీడాపోటీలలో సత్తాచాటడం పట్ల పాఠశాల యాజమాన్యం, లక్కనపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ దీపికను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ విరుపాక్షి మారెమ్మ ఆలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**ప్రతినిధి పుంగనూరు మంగళవారం జూలై 14**
పుంగనూరు పట్టణంలో వెలసియున్న శ్రీ మారెమ్మ దేవత ఆలయంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారిని కాళికామాత అవతారంలో అలంకరించి అమ్మవారికి అభిషేకాలు, నైవేద్యాలు, అర్చకులు అమ్మవారికి సమర్పించారు, అధికంగా మహిళలు పూలు పండ్లతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలతో అర్చకుల ద్వారా శ్రీ మారెమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలను అందుకున్నారు, అమావాస్య కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని కుష్మాండ దీపాలు, నిమ్మకాయ దీపాలు వెలిగించి మహా మంగళహారతులు సమర్పించారు. అమావాస్య రోజున అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దుష్టపీడలు తొలగి సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

## నేడే కార్వేటినగరం మండల కేంద్రంలో నేడే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం



**కార్వేటి నగరం: జూన్ 14 :**
జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, గంగాధర నెల్లూరు శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవనీయులు శ్రీ డా వి ఎం థామస్ సార్ సూచనలతో మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో నేడు బుధవారం ఉదయం 10 గంటలకు కార్వేటినగరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించబడును.లి ఈ సమావేశానికి మండలంలోని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో వివిధ పదవులు పొందిన నాయకులు మరియు టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొనాల్సిందిగా కోరుకుంటున్నాము. అలాగే క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జ్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు మరియు కుటుంబ సాధికార సారథులు తప్పనిసరిగా హాజరు కావలెను. మీ హాజరును మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి వడియం గాడు రాజా ప్రకటనలు తెలిపారు.

## పాలసముద్రం మండలంలో మేమంతా సర్దుకున్నాం సమిష్టిగా అభివృద్ధి చేస్తాం.. పాలసముద్రం మండల టిడిపి నాయకులు..

**మా లక్ష్యం పాలసముద్రం మండలాన్ని ఆదర్శవంతం చేయడమే,..**



**ఎస్ఆర్ పురం న్యూస్..**
పాలసముద్రం మండలంలో మేమంతా సర్దుకున్నాం సమిష్టిగా అభివృద్ధి చేస్తాం పాలసముద్రం మండల టిడిపి నాయకులు తెలిపారు మంగళవారం.. పాలసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి పాల్గొన్నారు.. కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు వాసు నాయుడు తాళ్లూరి శివా నాయుడు పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్ మాజీ ఎంపీపీ ఇందిరమ్మ.. మేముఅందరూ కలిసిపోయాం.. ఇక మా మధ్య విభేదాలు లేవు మేమంతా ఒక్కటే అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డికి తెలిపారు... అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ కావున మీరందరూ విభేదాలు వీడి పాలసముద్రం మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు అలాగే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి పాలసముద్రం మండలాన్ని ఆదర్శవంత మండలం గా తీర్చిదిద్దాలి అని వారికి తెలియజేశారు అనంతరం జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ పాలసముద్రం మండలం లో ఎలా కలిసి మెలిసి ముందుకు వెళ్తున్నారో మిగిలిన మండలాల్లో కూడా విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని పార్టీని నమ్ముకున్న కార్యకర్తను అన్ని విధాల అండగా ఉండాలని తెలియజేశారు.. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని పంచాయతీలో తెలుగుదేశం అభ్యర్థి గెలిపించాలని అందుకు మీరందరూ సమన్వయంతో ఉండాలని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు సుధాకర్ నాయుడు తంగరాజ్ రవి నాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బాట గంగమ్మ తల్లికి ఘనంగా అమావాస్య పూజలు, అన్నదాన కార్యక్రమం



**బైరెడ్డిపల్లి జులై14**
బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ బాట గంగమ్మ తల్లి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అర్చన కార్యక్రమంలు ను అర్చకులు నాగేంద్రస్వామి బృందం చేపట్టారు.సాయంత్రం అమ్మవారిని విశేష అలంకారంలో తీర్చిద్దిది ప్రత్యేక పూజలు నిర్వనించిమహామంగ హారతి చేశారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉభయదార్లు ఎన్..ఆర్.ఐ...మహతి ఫౌండేషన్ చైర్మన్, సేవాతత్పరుడు నాగరాజు, అమృత, కుటుంబ సభ్యులు శాంతమ్మ,శ్రీనివాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలం లోని గౌనీతిమ్మినేపల్లి లో నెలకొన్న గ్రామదేవత శ్రీ భాటగంగమ్మ దేవి ఆలయంలో కూడా సోమవారం అమ్మవారికి అమావాస్య సందర్భంగా పంచామృత అభిషేకం,విశేషపూజలు కొనసాగింది.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గోస్పాడు ప్రజలకు శుభవార్త



**నంద్యాల జూలై14..**
ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న గోస్పాడు బస్టాండ్ సమీపంలోని కల్వర్టు నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. ఈరోజు కర్నూలు నుండి జాతీయ రహదారుల (చీఎ) శాఖ అధికారులు డీఈఈ శ్రీ రవిచంద్ర గారు మరియు ఏఈఈ శ్రీ శేఖర్ గారు సంబంధిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన తనిఖీలు నిర్వహించారు. ఈ పరిశీలనతో కల్వర్టు నిర్మాణ పనులకు మార్గం సుగమమైంది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి, నిర్మాణ పనులు వేగంగా చేపట్టనున్నట్లు సమాచారం. ఈ కల్వర్టు నిర్మాణం పూర్తయిన తర్వాత గోస్పాడు బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న వర్షపు నీరు నిలిచిపోయే సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభించనుంది. దీంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగనున్నాయి. ఈ ప్రజా ప్రయోజనకరమైన పనిని ముందుకు తీసుకువెళ్లడంలో న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ గారు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.ఎం.డి. ఫిరోజ్ గారు, అలాగే రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు శ్రీ ఎన్.ఎం.డి. ఫయాజ్ గారు అందించిన సహాయ సహకారాలు, ప్రత్యేక చొరవ అభినందనీయమైనవి. ఈ కార్యక్రమంలో ఫరూక్ హుస్సేన్ గారు, విశ్వనాథ రెడ్డి గారు, జై శ్రీనివాస్ యాదవ్ గారు . డి వెంకటయ్య గారు, డి. మనోహర్ గారు, డి. కేశవ్ గారు మరియు గోస్పాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమై పూర్తికావాలని గోస్పాడు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ మెంబర్గా వెంకటాచలపతి



**ఎస్ఆర్ పురం న్యూస్..**
జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ మెంబర్గా వెంకటాచలపతి ఎన్నికయ్యారు... నాకు జాతీయస్థాయిలో పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని వెంకటాచలపతి తెలిపారు.. వెంకటాచలపతి అయ్యంగారు ఎస్ఆర్ పురం మండలం శ్రీ ఆరిమాని గంగమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్నారు ఆయనకు జాతీయస్థాయి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ గా రావడంతో గ్రామస్తులు నాయకులు మిత్రులు అందరూ అభినందన్ కి సన్మానించి సత్కరించారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## నేటి నుంచి శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**పలమనేరు, జులై 14 :**
స్థానిక పాతపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డులోని శ్రీ కనకదుర్గా నగర్‌లో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. నేడు బుధవారం (ఆషాడ శుద్ధ పాడ్యమి) నుండి ఈ నెల 23వ తేదీ గురువారం (ఆషాడ శుద్ధ నవమి) వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కనకదుర్గాదేవి సేవా సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులు శ్రీ కనకదుర్గమ్మ వారిని శ్రీ వారాహీ అమ్మవారి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఈ పవిత్ర రోజుల్లో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ కమిటీ పేర్కొంది. కావున పలమనేరు పరిసర ప్రాంతాల భక్తులందరూ తమ కుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలిసి ఆలయానికి విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కనకదుర్గాదేవి సేవా సంఘం సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాజీవనగర్ కాలనీ వాసులు




**పలమనేరు, జులై 14 :**
పలమనేరు మండలం మొరం పంచాయతీ రాజీవ్ నగర్ కాలనిలో జరగనున్న గంగమ్మ జాతరకు విచ్చేయాలని శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని కాలనీవాసులు మంగళవారం కలసి ఆహ్వానించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి దుస్సాలువ కప్పి సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ నెల 16న గురువారం రాత్రి అమ్మవారి శిరస్సు మెరవణి, 17న జాతర, 18న జలది కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బయప్పగారిపల్లి సింగిల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి, మొరం పంచాయతీ టీడీపీ నాయకులు అనిల్ , సురేష్ బాబు, చిన్నదొరై, రాహుల్, శీనా, శరవణ, సుధాకర్, తదితరులున్నారు.

## సర్ కార్యక్రమ రీ షెడ్యూల్ ప్రకటించిన భారత ఎన్నికల సంఘం

**జూలై 24 వరకు కార్యక్రమం పొడిగింపు.**
**డ్రాఫ్ట్ పబ్లికేషన్ 31.7.26న.**
**క్లెయిమ్లు అభ్యంతరాల దాఖలు31.7.26 నుంచి 30.08.26 వరకు.**
**అభ్యంతరాల పరిష్కారం31.7.26 నుంచి28.9.26 వరకు.**
**చివరి ప్రచురణ 30.10.26న.**
**కుప్పం పురపాలక సంఘం కమిషనర్ వి. శ్రీనివాసరావు వెల్లడి.**




ELECTION COMMISSION OF INDIA

**కుప్పం,జులై 014 :**
ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ(సర్) కార్యక్రమంపై భారత ఎన్నికల సంఘం రీ షెడ్యూల్ ప్రకటించిందని కుప్పం పురపాలక సంఘం కమిషనర్ వి. శ్రీనివాసరావు వివరించారు. మంగళవారం ఈ మేరకు భారత ఎన్నికల సంఘం ప్రకటించిన సర్ వివరాలను కమిషనర్ స్థానిక విలేకరులకు వివరించారు. 15.06.26 తేదీ నుండి24.7.26 వరకు బి ఎల్ వోలు ఇంటింటా సందర్శిస్తారని తెలిపారు. 24.07.26 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ హ్ఉంటుందన్నారు. 31.7.26 న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందన్నారు. 31.7.26 నుంచి 30.8.26 వరకు నోటీసు దశ ,క్లైములు, అభ్యంతరాల దాఖలు ఉంటుంది. 31.7.26 నుంచి 28.9.26 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటుంది. 3.10.26 న చివరి ప్రచురణ ఉంటుంది. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

## ఆర్టీసీ వైస్ చైర్మన్ ను కలిసి సమస్యలపై ఆర్టీసీ జేఏసీ కమిటీ వినతి



**కుప్పం,జులై 14**
ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్, కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి పి.ఎస్. మునిరత్నం ను మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ కమిటీ జేఏసీ వినతిపత్రం అందజేసింది. ఏపీఎస్ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఉద్యోగుల న్యాయమైన సమస్యలు మరియు పెండింగ్ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో జేఏసీ ప్రతినిధులు వైస్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన పి.ఎస్. మునిరత్నం జేఏసీ ప్రతినిధుల విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జేఏసీ కన్వీనర్లు ఉపేంద్ర, బలరామమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.ఎస్. బాబు, శ్రీకర్ రెడ్డి, కుప్పం డిపో జేఏసీ అధ్యక్షుడు జి. మున్నెప్ప, కార్యదర్శి జయపాల్, నాయకులు ఎం. కరుణాకరన్, ఎ. వేలూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న

## తిరుపతి లో ఈశా గ్రామోత్సవం--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన శాప్ చైర్మన్ రవి నాయుడు గారు



**తిరుపతి/ జూలై 14.**
తిరుపతిలోని శాప్ చైర్మన్ రవి నాయుడు గారి కార్యాలయంలో ఈరోజు ఈశా గ్రామోత్సవం సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈశా గ్రామోత్సవం--2026 పోస్టర్‌ను రవి నాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహణ, పోటీల వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం రవి నాయుడు గారు మాట్లాడుతూ, గ్రామీణ భారతదేశంలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించేందుకు ఈశా గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, యువత మరియు మహిళలను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈశా గ్రామోత్సవం--2026 దేశంలోని అతిపెద్ద గ్రామీణ క్రీడా ఉత్సవాలలో ఒకటిగా నిలుస్తోందని, 18వ సారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 10 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 40,000కు పైగా గ్రామాల నుంచి 80,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు. ఖేలో ఇండియా గుర్తింపు పొందిన ఈ టోర్నమెంట్‌లో 7,000కు పైగా జట్లు, సుమారు 15,000 మంది మహిళా క్రీడాకారులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. విజేత జట్లకు రూ.5 లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నారని, టోర్నమెంట్ వివిధ దశల్లో మొత్తం రూ.1 కోటి నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారని తెలిపారు. ప్రతి జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామానికి చెందినవారై ఉండటం ఈశా గ్రామోత్సవం ప్రత్యేకత అని, ఇది ప్రొఫెషనల్ క్రీడాకారుల కోసం కాకుండా గ్రామీణ ప్రజల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో జూలై 26న జిల్లా స్థాయి పోటీలు, ఆగస్టు 16న రాష్ట్ర స్థాయి పోటీలు ఎస్వీ క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శాప్, యువజన సంక్షేమ శాఖల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కు ఇప్పటికే 40కు పైగా వాలీబాల్ జట్లు, 12కు పైగా త్రోబాల్ జట్లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈశా గ్రామోత్సవం--2026లో అర్హులైన గ్రామీణ క్రీడాకారులు ఉచితంగా పాల్గొనవచ్చని, ఆసక్తి గల వారు ఑ంష్ట్రు.ఎశీ/స్త్రీఘఎశీ-ఝఘఎ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రవి నాయుడు గారు కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఎండీ డా. సోమేశ్వర్ గారు, ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ హిందీ పండిట్ ఆర్. మల్లీశ్వరి గారు, ఈశా గ్రామోత్సవం తిరుపతి కోఆర్డినేటర్ సాయికృష్ణ సూర్యదేవర గారు, గ్రామోత్సవ వాలంటీర్ దుర్గాప్రసాద్

## టెన్ని కోయిట్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కీర్తి దాక్షాయన



**ఎస్ఆర్ పురం న్యూస్..**
ఎస్ఆర్ పురం మండలం చిల్లమకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన కీర్తి ద్రాక్షాయని ప్రకాశం జిల్లాలో జరుగుమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 38వ ఇంటర్ డిస్టిక్ సబ్ జూనియర్ టెన్ని కోయిట్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని సత్తా చాటడంతో పంజాబ్ లో జరిగే జాతీయస్థాయికి చిలమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కీర్తి ద్రాక్షాయిని ఎంపిక కావడంతో ఆ ఇద్దరు విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు గోవర్ధన్ ను ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి మరియుఉపాధ్యాయులు అభినందించారు ... ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని.. తెలిపారు ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి తెలియజేశారు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టోల్‌ప్లాజా సమీపంలోని కనుమగంగమ్మ దేవాలయం మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర 32 అక్కడకక్కడేమృతి

**పలు అనుమానాలకు తావిస్తున్న కానిస్టేబుల్ దేవేంద్ర మృతి**



**పుంగనూరు మంగళవారం జూలై 14**
పుంగనూరు మండలం టోల్ ప్లాజా సమీపంలో గల కనుమ గంగమ్మ దేవాలయం మలుపు వద్ద సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర 32 మృతి చెందడం జరిగింది ఈ ఘటన వివరాలను మంగళవారం పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర రోడ్డు ప్రమాదంలో ప్రమాదంలో మృతి చెందడం జరిగిందని ఈ విషయంపై దేవేంద్ర కుటుంబీకులు ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించగా సోమవారం మదనపల్లెలో భూ వివాదానికి సంబంధించి కొంతమందిపై కేసు నమోదు చేసి, రాత్రి 10 గంటల ప్రాంతంలో మదనపల్లి నుంచి ఎఫ్ఐఆర్‌తో చిత్తూరుకు బయలుదేరారని తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో పుంగనూరు మండలం కొండ సముద్రం సమీపంలో గల కనుమ గంగమ్మ దేవాలయం మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు సీఐ సుబ్బరాయుడు వెల్లడించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, భూ వివాదం కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. పోస్టుమార్టం నివేదికతో పాటు విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు తెలిపారు.




## కోట నార్త్ గిరిజన కాలనిలో దాహం/ దాహం!

**కోట జూలై 14**
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కోట మండలం కోటలోని నార్త్ గిరిజన కాలనీలో త్రాగునీటి సమస్య తీవ్రమైంది. గత నాలుగు రోజులుగా కాలనీకి త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రత్యామ్నాయంగా అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో కాలనీవాసులు రోడ్డు పక్కనే ఉన్న గేట్ వాల్ సమీపంలోని కుంటలో నిల్వ ఉన్న నీటిని తోడుకుని, వడగట్టుకుని తాగాల్సిన దుస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, మహిళలు గంటల తరబడి నీటి కోసం వేచి ఉండాల్సి వస్తోందని త్రాగేనీటి కోసం రాత్రి అంతా పడిగాపులు కాసి గుంటలో వచ్చిన ఊట నీటిని తెచ్చుకుని త్రాగుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి నీటిని తాగడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే

## దర్శనం, సేవా టికెట్లు, వసతి పేరుతో భక్తులను మోసం చేసిన టీటీడీ మాజీ ఉద్యోగి అరెస్ట్



**తిరుపతి/ / జూలై/ 14**
తిరుమలలో శ్రీవారి దర్శనం, శ్రీవాణి, తోమాల సేవ, సుప్రభాత సేవ, వీఐపీ దర్శనం, గెస్ట్ హౌస్ వసతి కల్పిస్తానని భక్తులను నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న తిరుపతికి చెందిన టీటీడీ మాజీ ఉద్యోగి లిటి. అరుణ్ కుమార్ (26)లిను తిరుపతి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు గతంలో టీటీడీ ఉద్యోగం నుంచి తొలగించబడినట్లు, 2023లో కూడా ఇదే తరహా మోసాల కేసులో అరెస్టైనట్లు తేలింది. ఇటీవల బెంగళూరుకు చెందిన రెండు కుటుంబాల నుంచి రూ.3.20 లక్షలు వసూలు చేసినట్లు గుర్తించారు. నిందితుడి బ్యాంకు ఖాతాల్లో గత ఏడాది కాలంలో సుమారు రూ.85 లక్షల లావాదేవీలు జరిగినట్లు గుర్తించి, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, రూ.99,000 నగదు, మూడు బ్యాంక్ పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.

**- భక్తులకు విజ్ఞప్తి.**
దర్శనం, సేవలు, వసతి పేరుతో మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, టీటీడీ అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్, అధికారిక కౌంటర్ల ద్వారానే బుకింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మరియు టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, ఐపీఎస్., గారు మాట్లాడుతూ, మోసగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను "మ్యూల్ అకౌంట్స్"లిగా వినియోగిస్తున్నారని తెలిపారు. "మీ ఖాతాలో డబ్బు జమ చేసి మరొకరికి పంపండి" వంటి అభ్యర్థనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ముక్కంటిని సేవలో.. సినీ హీరో అశ్విని బాబు

**శ్రీకాళహస్తి జులై 14 :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి టాలీవుడ్ హీరో అశ్విన్ బాబు విచ్చేశారు,ముందుగా వారికి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,మాజీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యులు బుల్లెట్ జయశ్యం రాయల్ దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన, అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్,సోహైల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను చెరువులలో వేస్తే చర్యలు

**సదుం జూలై 14**
సదుం పంచాయతీ పరిధిలో కొత్తగా ఇల్లు నిర్మించుకున్న వారు తమ ఇళ్ల వ్యర్థాలను రోడ్డుపై వేస్తే చర్యలు తీసుకుంటామని సదుం పంచాయతీ అభివృద్ధి అధికారిణి సంపూర్ణ అన్నారు.. సదుం పంచాయతీ పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్ళ మోల్డింగ్ పెచ్చులను, మట్టిని సదుం పీలేరు మార్గంలోని కుమారుని ఒడ్డు చెరువుకు తరలించడం తగదని అన్నారు. అలా తరలించినట్లయితే పంచాయతీ తరపున చట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా దిబ్బలు వేయడం తగ్గించాలన్నారు. సదుం వద్ద ఉన్న గార్గేయ నది లో కూడా కోళ్ల వ్యర్థాలు వేస్తున్నారని అది మంచిది

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## శివాలయంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం జూన్ 14**
కార్వేటినగరం చెరువు కట్టకు అనుకుని యున్న శ్రీ శ్రీ శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి సన్నిధిలో ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమం, రాజుల కండ్రిగ గ్రామం వాస్తవ్యులు నడింపల్లి మాధవరాజు, ఇంద్రాణి గార్ల కుమార్తె అల్లుడు, కీర్తి సుదర్శన్ రాజు గార్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిపింపబడినది. మధ్యాహ్నం అమావాస్య పర్వదినం సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమం మాదిరాజు జ్ఞాన ప్రసూనాంబ కృష్ణ స్వామి రాజు గార్ల కుటుంబ సభ్యుల సూచనల మేరకు ఆలయ కమిటీ ద్వారా అన్నప్రసాదం కార్యక్రమం జరిపింపబడినది. రుద్రాభిషేకం మరియు అన్నప్రసాదం కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహనరాజు, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, సుబ్బరాయల్ యాదవ్, ప్రసాద్ యాదవ్, గోవింద మందడి, మురళి పెళ్లై, యుగంధర్, లక్ష్మీపతి, నాగయ్య, జయరెడ్డి మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారులు ప్రహల్లాద స్వామి, రవిచంద్రన్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం జూలై 14**
కార్వేటినగరం చెందిన. ప్రశాంత్, 14వ పుట్టినరోజు సందర్భంగా తండ్రి భూపాల్ తల్లి జయంతి,రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం, పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు దర్శిని, దీక్షిత, యువ, లిఖిత్, పెదనాన్న సురేష్, గీత, రామలింగం అరుణ, కుమారి వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దండి నరేంద్ర



**శ్రీకాళహస్తి జులై 14 :**
పట్టణ మున్సిపల్ కమిషనర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.వి. కృష్ణారెడ్డి ని జనసేన నేత దండి నరేంద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత, వీధి దీపాలు, ప్రజా మరుగుదొడ్లు, శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిసరాల పారిశుధ్యం, అక్రమ బ్యానర్లు, సర్ పురోగతి, పన్నుల నిర్వహణ, ఆదాయ వనరులు తదితర అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు .ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడంలో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని కమిషనర్ సానుకూలంగా స్పందించారు,ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు నవీన్, చంద్ర, దివాకర్ పాల్గొని, కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ముందస్తు జన్మదిన వేడుకలు



**ఐరాల (కాణిపాకం) జూలై 14**
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ దళపతి బిసి బంధు అయిన కేశన శంకర్రావు 71వ ముందస్తు జన్మదిన వేడుకలు చిత్తూరు జిల్లా కాణిపాకంలోని వినాయక సదన్ లో చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి కృష్ణమూర్తి గౌడ్,ఏపీ గౌడ్ సంఘం కార్యదర్శి బుస్సా నాగరాజుగౌడ్ ల ఆధ్వర్యంలో శంకర్ రావుకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కలిజేటి నీరజాక్ష గౌడ్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళి గౌడ్, ఈడిగ సాధికార కమిటీ సభ్యులు కొత్తపల్లి రెడ్డప్ప గౌడ్, చిత్తూరు నగర గౌడ సంఘం అధ్యక్షులు అపరాల వినోద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు గౌడ్ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, గోపి గౌడ్ గజేంద్ర గౌడ్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయాన్ని పరిశీలించిన... గ్రంథాలయ చైర్మన్

**తొట్టంబేడు జులై 14 :**
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు శాఖ గ్రంథాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి తొట్టంబేడు శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి, రీడర్స్ కాంపిటేటివ్ విద్యార్థులు ఏ ఏ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి అనే విషయాలను గ్రంథాలయ అధికారి ద్వారా తెలుసుకొని, అనంతరం నూతనంగా తొట్టంబేడు శాఖా గ్రంథాలయానికి 28 లక్షల రూపాయల నిధులతో నూతన భవనం పూర్తయిన సందర్భంగా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేటటువంటి కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో పనిచేస్తుంది దానికి నిదర్శనం తొట్టంబేడు శాఖ గ్రంథాలయంలో 5500 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి వాటిని పాఠకులు విద్యార్థులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, తొట్టంబేడులో గ్రంథాలయ భవనం పూర్తిగా పాడై ఉంది దాని స్థానంలో 28 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది,మరి కొద్ది రోజుల్లో మంచి ముహూర్తం చూసుకొని ముఖ్యమంత్రి దృష్టికి విద్యా శాఖ మంత్రి దృష్టికి స్థానిక



శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువెళ్లి దాన్ని ప్రారంభించి ప్రజలకు పాఠకులకు కాంపిటేటివ్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు, అదేవిధంగా గ్రంథాలయాన్ని సరస్వతి దేవి నిలయాలనే విధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యముతో మరి ప్రజలకు విద్యార్థులకు జ్ఞానాన్ని సమపాధించే విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్నటువంటి గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఉన్నామన్నారు, ఉమ్మడి జిల్లాలో జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని నూతన భవనం మూడు కోట్ల 10 లక్షలతో నిర్మాణంలో ఉంది కొద్ది నెలల్లో పూర్తి చేస్తాం వరదయ్యపాలెం లో గ్రంథాలయాన్ని 28 లక్షలతో ప్రారంభించాం అది కూడా కొద్ది రోజుల్లో పూర్తవుతోంది మిగతా ఎక్కడన్నా రిపేర్లు ఉన్న ముత్యాల రెడ్డి పల్లి వడమాల పేట ఏర్పేడు యాదమరి చంద్రగిరి తదితర భవనాల మరమ్మత్తులు కూడా ఎస్టిమేట్స్ సిద్ధం చేయమని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించడం జరిగిందని చైర్మన్ అన్నారు, ఈ ఆధునిక యుగములో డిజిటలైజేషన్ గ్రంథాలయాల లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యామంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఉమ్మడి జిల్లాలో తిరుపతి మదనపల్లి పలమనేరు డిజిటల్ గ్రంథాలయాలు మార్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది అనుమతులు కూడా వాటికి రావడం జరిగింది అదేవిధంగా సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి గ్రంథాలయం సత్యవేడు గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేసే విధంగా ప్రణాళికల రూపకల్పన చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని చైర్మన్ అన్నారు ఈరోజు నిరంతరం కూడా గ్రంథాలయ అభివృద్ధి కోసం పనిచేస్తున్నటువంటి ప్రభుత్వంలో నేను చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి ఆరు నెలల కాలములో సుమారు ఉమ్మడి జిల్లాలో 45 గ్రంథాలయాల వరకు సందర్శించి రికార్డులను పరిశీలించి రీడర్స్ కాంపిటేటివ్ విద్యార్థులు తో ప్రత్యేకంగా సమావేశమై వారి ద్వారా గ్రంథాలయాలు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో తెలుసుకుంటూ వారికి కావలసినటువంటి విషయాల్ని వారి ద్వారా తెలుసుకొని ప్రభుత్వానికి ప్రణాళికలు పంపి వాటి అమలకు కృషి చేస్తూ ఉన్నాం అని అన్నారు అధికారులతోనూ రెండుసార్లు రివ్యూ సమావేశాలు ఏర్పాటు చేసి వారి ద్వారా గ్రంథాలయాల అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు గ్రంథాలయ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

## వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోండి

### ముఖ్య అతిథిగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ మురళి



**వెదురుకుప్పం: జూలై 14**
వెదురు కుప్పం మండలం కేంద్రంలో సొసైటీ బ్యాంకు నందు మంగళవారం సింగల్ బిండో చైర్మన్ భోదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం చవటగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయంలో సీఈవో రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బోడిరెడ్డి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చవటగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఓ.టి.ఎస్ పథకము అమలులో ఉన్నది 31-03-2016 నాటికి స్వల్పకాలిక ఋణములు వాయిదా నిండిన అప్పుగా ఉండాలి ఎన్.పి.ఎ అయి ఉండలి మరియు దీర్ఘకాలిక రుణములకు వడ్డీ మీద వడ్డీ రాయితీ కలదు మరియు సంఘమునందు అప్పు తీసుకోని మరణించి ఉంటే ఎలాంటి షరతులు ఉండవు ఒడ్డి వర్తిస్తుంది మరిన్ని వివరములకు సొసైటీ ముఖ్య కార్య నిర్వహణఅధికారి వారిని సంప్రదించగలరని సింగిల్ విండో చైర్మన్ బోడ్డిరెడ్డి.సుధాకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి నేత జిల్లా మాజీ టిడిపి కార్యదర్శి మోహన్ మురళి,నీటి సంఘం అధ్యక్షులు బోడిరెడ్డి.ఈశ్వర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్.తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి సీనియర్ నాయకుడు



## నర్రా మోహన్ జన్మదిన వేడుకలు

**పలమనేరు, జులై 14 :**
తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, సీనియర్ నాయకుడు నర్రా మోహన్ జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల, శ్రీనగర్ కాలనీ యూత్ సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు నర్రా మోహన్కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో 16వ వార్డు అధ్యక్షులు డిష్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ సురేష్, సుదర్శన్, బాలాజీ, గణేష్, రాజశేఖర్, ప్రసాద్,

## ఉండవల్లిలో నారా లోకేష్ ను కలిసిన ఏం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి జులై 14**
ఉండవల్లి సీఎం నివాసంలోరాష్ట్ర ఐటీ,ఉన్నత విద్య శాఖ మంత్రినారా లోకేష్ ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండల సభ్యులు, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు ఏం సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం మంత్రి దృష్టికి చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా గిరిజన ప్రధాన సమస్యలను వారు వివరించడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించారు

## మహిళలకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించండి



**ఐరాల జూలై 14**
ప్రభుత్వం అందించే పథకాల గురించి అవగాహన కల్పించాల ని చిత్తూరు జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం మండల వెలుగు మహిళా మండలి కార్యాలయం లో వెలుగు సిబ్బంది, వివోఏలకు రివ్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇందులో భాగంగా మునగ చెట్లు పెంచుకోవాలని మునగ ఆకు వల్ల మంచి ఆరోగ్యం కలుగుతుందని సూచించారు. అలాగే మునగ ఆకుతో సంబంధించిన ఫ్యాక్టరీ తవణంపల్లిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే రైతులు మొక్కలను పెంచుకొని ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు అన్నారు. సంఘ సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించి సకాలంలో రుణాలు అందేలాగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి డిపిఎంలు, ఏపీఎంలు, ఐరాల మండలం వెలుగు సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**సదుం జూలై 14**
స్థానిక గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు తేనె తో కూడిన అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు వెంకటరమణ శర్మ, సాయినాథ్ శర్మ తీర్థప్రసాదాలు వినియోగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సభ్యులు మురళి, ఓబులేశ్వర్ రెడ్డి, శంకరయ్య, రాజన్న, మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కమ్మిరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# బోటు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించని సర్కార్

**ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది**

**మత్స్యకార కుటుంబాలకు జగన్ పరామర్శ**

**సర్కార్ తీరుపై మండిపడ్డ వైసిపి అధినేత**

**విశాఖపట్నం, జూలై 14 :** విశాఖలో బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. బోటు ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు.. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 1న ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. కేవలం పది మైళ్ల దూరంలోనే ఘటన జరిగింది. జులైన 4న చిన్నా ఫోన్‌చేసి ఇంటికొస్తున్నామని చెప్పాడు. దురదృష్టవశాత్తు ఫోన్ చేసిన కాసేపటికే బోటు ప్రమాదం జరిగింది. ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం జరిగిందని అధికారులకు మెసేజ్ చేశారు. రాత్రి 10:30కి కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టారు. వెంటనే స్పందిస్తే గంటల్లోనే మత్స్యకారులు దొరికేవారు. వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు. ఈనెల 5న చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడారు. తప్పుడు జరిగింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ నివేదిక అంతా తప్పుల తడక. చంద్రబాబు ప్రభుత్వానికి మానవత్వం ఉందా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే ఒక్క అధికారి రాలేదు. ఉత్తరాంధ్ర మంత్రులు ఒక్కరు కూడా రాలేదు. బాధితులను ఫిషరీష్ మంత్రి కూడా పరామర్శించలేదు. బాధితుల వద్దకు మంత్రులను పంపాలని సీఎంకు తెలియదా?. రాత్రికి రాత్రే స్పందిస్తే మత్స్యకారులు బతికేవారు. ఎక్స్ గ్రేషియా కింద అరకొర సాయం చేశారు. బాధితులకు రూ.కోటి చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఏడుగురు మత్స్యకారులకు కుటుంబాలకు పరిహారం అందాలన్నారు. 5 లక్షలు ముష్టి వేస్తున్నావా.. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు, కొత్త ఇల్లు మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం. గతంలో మా ప్రభుత్వంలో మత్స్యకారులకు భరోసా ఉండేది. 2018 పాదయాత్రలో మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్చాం. పాక్‌లో చిక్కుకున్న మత్స్యకారులను సేఫ్‌గా తీసుకొచ్చాం అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం. మరో 6 ఫిష్ ల్యాండ్‌పనులు కూడా చేపట్టాం. ఈ రోజు ఫిషింగ్ హార్బర్‌లను స్కామ్‌లతో అమ్మేస్తున్నారు. ఏపీలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ప్రభుత్వ స్కూల్ పిల్లలకు బుక్స్, యూనిఫాంలు లేవు. రాష్ట్రంలో రైతు రో÷-డడెక్కే పరిస్థితి ఉంది. ప్రజలతో బాబు చెలగాటమాడుతున్నారు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మత్స్యాకార కుటుంబాలకు జగన్ అండ

**ఒక్కో కుటుంబానికి 7లక్షల సాయం ప్రకటన**

**విశాఖపట్నం, జూలై 14 :** మత్స్యకార కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు దీని గురించి వివరాలు తెలిపారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున అందిస్తామని కేకే రాజు చెప్పారు. ఈ డబ్బును వైఎస్సార్‌సీపీ తరఫున అందిస్తామని అన్నారు. ప్రాణాలతో బయటపడ్డ చిన్నా కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని వివరించారు. చిన్నా కుటుంబానికి రూ.7 లక్షల సాయం చేస్తామని చెప్పారు. ఇటీవల విశాఖ తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అదే ప్రమాదంలో మృత్యువుతో పోరాడి ప్రాణాపాయం నుంచి బయటపడిన కారి చిన్నాను కూడా వైఎస్ జగన్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## కర్నూలులో హైవేపై జాగింగ్ చేస్తుండగా దుర్ఘటన

**గుర్తు తెలియని వాహనం ఢీకొని హెడ్ కానిస్టేబుల్ మృతి**

**కర్నూలు, జూలై14 :** జిల్లాలోని బళ్లారి చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఏపీఎస్పీ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ వర ప్రసాద్ రెడ్డి(43) అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం ఉదయం హైవేపై జాగింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. వాహనం ఢీకొట్టడంతో హెడ్ కానిస్టేబుల్.. వంతెన పైనుంచి కిందపడిపోయి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ వర ప్రసాద్ రెడ్డి మృతి చెందడంపై హోం మంత్రి అనిత స్పందించారు. హెడ్ కానిస్టేబుల్ మృతి తీవ్ర విచారకరమన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించిన ఒక పోలీసు సిబ్బందిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర ప్రసాద్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ఇంధన భద్రత లక్ష్యంగా జైశంకర్ గల్ఫ్ పర్యటన

**వివరాలు వెల్లడించిన విదేశాంగ శాఖ**

**న్యూఢిల్లీ, జూలై14 :** భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల గల్ఫ్ ప్రాంతంలోని నాలుగు దేశాలలో జరిపిన పర్యటనలో 'ఇంధన భద్రత' అత్యంత కీలకమైన అంశంగా నిలిచిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో పాటు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై కూడా విస్తృత చర్చలు జరిగాయని పేర్కొంది. మంగళవారం ఢిల్లీలో జరిగిన వారంతపు మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ పర్యటనలకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ఈ నెల ప్రారంభంలో విదేశాంగ మంత్రి ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్ దేశాలలో పర్యటించి, ఆయా దేశాల అగ్రనాయకత్వంతో, తన సహచర మంత్రులతో విస్తృతస్థాయి చర్చలు జరిపారని వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాల పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది.. భారతదేశ ఆర్థిక ప్రగతికి అత్యంత కీలకమైన చమురు, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవడానికి, అంటే 'ఇంధన భద్రత'ను కాపాడుకోవడానికి ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# రాధా రంగా మిత్రమండలి ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం



**బాపట్ల :**
ఆంధ్ర, తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ బాపట్ల నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక కార్యకర్త నరాలశెట్టి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ రాష్ట్ర కార్యవర్గం మంగళవారం ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. గత కొన్నేళ్లుగా బాపట్ల పరిసర ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ట్రస్ట్ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా నూతన నియోజకవర్గ అధ్యక్షుడు నరాలశెట్టి నాగరాజు నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన ట్రస్ట్ వ్యవస్థాపకులకు, రాష్ట్ర కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దివంగత వంగవీటి మోహన రంగా ఆశయాలకు అనుగుణంగా సమాజంలో వెనుకబడిన వర్గాలకు, పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా త్వరలోనే కమిటీలను విస్తరించి, సేవా కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి సేవా పథకాలను ముమ్మరంగా చేపడతామని స్పష్టం చేశారు. నాగరాజు నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల స్థానిక రాధా రంగా మిత్రమండలి సభ్యులు, అభిమానులు, నియోజకవర్గ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. బాపట్లలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో ట్రస్ట్ మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆదర్శ యూత్ ఆర్థిక సహాయం



**బాపట్ల :**
అగ్ని ప్రమాద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణం బాలకృష్ణపురంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి కట్టు బట్టలతో రోడ్డుపై నిలిచిన బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంద్రెడ్డి గోపి మాట్లాడుతూ బాలకృష్ణపురంకు చెందిన సమ్మిటి పోలేరమ్మకు చెందిన పూరి గృహం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న వస్తువులు అన్ని కాలిపోయాయన్నారు. కూలి పనులు చేసుకుంటే కాని కుటంబం గడవని పరిస్తుతులలో ఉన్న బాధిత కుటంబానికి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. ఇబ్బందులలో ఉన్న నిరు పేదలను అందుకొవడం కోసం ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశామని ప్రతి సేవ కార్యక్రమం చేయడానికి తమ సభ్యులు ముందుకు వస్తున్నారని చెప్పారు. బాధితులను ఆదుకోవడానికి మరికొందరు ధాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి, ఇనపగోళ్ళ రంగారావు, నరాలశెట్టి నాగరాజు, అక్కి శ్రీనివాసరావు, బంద్రెడ్డి అంకమ్మరావు, పెద్దమల్లు శ్రీకాంత్, కొత్త మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి, సీఎస్, సీసీఎల్ఏతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**ఇనాం ఎస్టేట్ భూముల సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు,**

**అగ్రహారం గ్రామాల రైతుల సమస్యపై చర్చ**

**ఈనెల 16న సచివాలయంలో రైతులతో ముఖాముఖి**



**అమరావతి :**
ఇనాం ఎస్టేట్ భూములకు సంబంధించిన సమస్యలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెవెన్యూ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయి ప్రసాద్, సీసీఎల్ఏలతో సచివాలయంలో సమావేశమయ్యారు. వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు, అగ్రహారం గ్రామాల్లో దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న ఇనాం ఎస్టేట్ భూముల సమస్యపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. ఈ నాలుగు గ్రామాల్లో ఇనాం ఎస్టేట్ భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమాలోచనలు జరిపారు. రైతుల భూ హక్కులకు సంబంధించిన ఈ వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

**16న రైతులతో ముఖాముఖి....**

ఈ సమస్యపై బాధిత రైతులతో నేరుగా చర్చించేందుకు ఈనెల 16న సచివాలయంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు, అగ్రహారం గ్రామాలకు చెందిన రైతులు ముఖాముఖిలో పాల్గొని సమస్యలను నేరుగా అధికారులకు వివరించేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపారు. ఈ భేటీ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా జీవితంలో ముద్రగడ పాత్ర చిరస్మరణీయం

**ఆయన మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు**

**సంతాపం ప్రకటించిన సిఎం రేవంత్ తదితరులు**

**హైదరాబాద్, జూలై 14 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, లోక్ సభ మాజీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం గారి ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాసనసభ్యుడిగా, లోక్ సభ సభ్యుడిగానే కాకుండా ప్రజా నాయకుడిగా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడారని కొనియాడారు . మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ముద్రగడ పద్మనాభం పోషించిన పాత్ర చిరస్మరణీయమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. దేశంలో ఎంతో ప్రభావం చూపించిన విలక్షణ నాయకత్వ లక్షణాలు ఉన్న గొప్ప నాయకులు ముద్రగడ అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఆయన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తనదైన ముద్ర వేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ముద్రగడ పద్మనాభం మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్న మహేష్ కుమార్ గౌడ్.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మరణం పట్ల బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఆయన తనదైన ముద్ర వేసి, కాపు సామాజిక వర్గ హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా ప్రజలకు సేవలందించిన ఆయన రాజకీయ ప్రస్థానం చిరస్మరణీయమై నదన్నారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# ప్రజల మనిషిగా నిలిచిన

# పొన్నా కాటయ్య

**పదవి కోసం కాదు... ప్రజల కోసం**
**రాజకీయాలు - సేవే లక్ష్యంగా**
**ముందుకు సాగిన యువనేత**
**సూళ్లూరుపేట ప్రజల హృదయాల్లో**
**ప్రత్యేక స్థానం సంపాదించిన మాజీ కౌన్సిలర్**



**మీతీర్పు (సూళ్లూరుపేట):**
సూళ్లూరుపేట పట్టణ రాజకీయాల్లో సేవా దృక్పథంతో గుర్తింపు పొందిన నాయకుల్లో జనసేన పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు, సూళ్లూరుపేట పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ పొన్నా కాటయ్య పేరు ప్రత్యేకంగా వినిపిస్తుంది. రాజకీయాన్ని అధికారానికి మార్గంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా భావిస్తూ, సాధారణ ప్రజల సమస్యల పరిష్కారానికే తన సమయాన్ని అంకితం చేసిన నాయకుడిగా ఆయనకు స్థానికంగా మంచి పేరు ఉంది.

## అభివృద్ధికి చిరునామాగా రాజీవ్ నగర్ - కసారెడ్డి పల్లెం

తాను ప్రాతినిధ్యం వహించిన రాజీవ్ నగర్, కసారెడ్డి పల్లెం తదితర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన వసతుల కల్పన వంటి పనులకు కృషి చేసి ఆయా ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు ప్రయత్నించిన నాయకుడిగా ఆయనను అభివర్ణిస్తున్నారు.

## చిన్నారుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి

అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో పనిచేసినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. విద్యా అవకాశాలు గ్రామీణ పిల్లలకు కూడా అందాలని భావించి గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం అనేక కుటుంబాలకు సహకారం అందించినట్లు చెబుతున్నారు.

## పేదలకు అండగా... వృద్ధులకు భరోసాగా

నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాల మంజూరు కోసం అధికారులతో సమన్వయం చేస్తూ కృషి చేయడం, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు అయ్యేలా సహకరించడం ద్వారా అనేక కుటుంబాలకు అండగా నిలిచిన నాయకుడిగా పొన్నా కాటయ్యకు గుర్తింపు వచ్చింది.

## అందుబాటులో ఉండే నాయకత్వం

ఎప్పుడైనా ప్రజలు సమస్యతో వస్తే అందుబాటులో ఉండి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేసే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ వారి అవసరాలను తెలుసుకోవడం ఆయన రాజకీయ ప్రయాణానికి బలమైన పునాది అయిందని అభిమానులు చెబుతున్నారు.

## ప్రజల విశ్వాసమే అసలైన బలం

పదవులు వచ్చి పోతుంటాయి. కానీ ప్రజల గుండెల్లో సంపాదించిన స్థానం శాశ్వతం. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న యువనేత పొన్నా కాటయ్యపై ప్రజల్లో కొనసాగుతున్న ఆదరణ ఆయన ప్రజా జీవితం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనంగా చెప్పబడుతోంది.

# 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

**పుల్లడిగుంట గ్రామ ప్రజలకు తీపి కబురు**

**నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు**

**శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కుంగుంది బాటలో పుల్లడిగుంట**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి, జులై 14 :**
దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని పుల్లడిగుంట గ్రామ ప్రజలందరి సమస్యను తీర్చింది. ఈ గ్రామంలో ఉన్న 201 కుటుంబాలకు సంబంధించిన ఇళ్లు అన్ని కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వందేళ్ల క్రితమే ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఎప్పటి నుండో గ్రామ పంచాయితీకి పన్నులు కడుతున్నారు. చాలా ఏళ్ల కాలం నుండి కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కార్నెపాడు రెవెన్యూ గ్రామానికి హెమ్లేట్ గా ఉన్న పుల్లడిగుంట ప్రజలు తమ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. తోపు పోరంబోకుగా వర్గీకరించబడ్డ తమ గ్రామం మొత్తం ఉన్న ప్రాంతాన్ని నిషేధిత జాబితా నుండి తొలగించి గ్రామ ప్రాంతం గా వర్గీకరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయితీ తీర్మానం చేసి పంపించింది. ఈ సమస్య తీవ్రతను గమనించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ సర్వేలో తేలిందని నిర్ధారించారు. ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజిద్ కూడా ఉంది. వీటితోపాటు ఎకరం 27 సెంట్లు ఖాళీ భూమి కూడా ఉంది. జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51 ఎకరాలను నిషధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. అదే విధంగా పక్కనే ఉన్న ఎకరం 27 సెంట్లను ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ, ఈ స్థలం తోపాటు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజీద్ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచాలని కోరుతూ రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రతిపాదనలు పంపగా అనుమతి లభించింది. దీంతో పుల్లడిగుంట వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

## ముమ్మందు మరిన్ని దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

దీర్ఘకాలికంగా పెడింగ్ లో ఉండి హక్కులకు నోచుకొని గ్రామలకు విముక్తి కల్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా శెట్టి పల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుండి హక్కుల్లేక ఇబ్బందులు పడుతున్న రెండు వేలమంది సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అదే విధంగా బ్రిటీష్ అధికారుల చేసిన పొరపాటు కారణంగా 120 ఏళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉన్న మండల కేంద్రమైన వట్టి చెరుకూరులోని 5వేల మంది ప్రజలకు వారి ఆస్తులపై హక్కులు కల్పించామన్నారు. ఆ తర్వాత కుప్పం నియోజకవర్గంలోకి కుంగుంది గ్రామంలో 61 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 322 మంది పేదలకు డికేటీ పట్టాలను అందజేశామన్నారు. వ్యక్తులకు కాకుండా సమూహంగా ఒకే రకమైన సమస్య ఎదుర్కొంటున్న వారికి హక్కులు కల్పించేందుకు రెవెన్యూ శాఖ విశేషంగా కృషి చేస్తోందని, ముమ్మందు ఇలాంటి సమస్యలున్న గ్రామాలకు విముక్తి కల్పిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# వ్యవసాయాధికారి శ్రీహరి హత్య కేసు

**ప్రధాన నిందితుడు హరికృష్ణ కుటుంబంతో ఆత్మహత్య**

**ఒంగోలు, జూలై14 :**
ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హరికృష్ణ, తన కుటుంబంతో కలిసి సింగరాయకొండ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో హరికృష్ణ, అతని భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే, స్థానిక పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో.. ఆస్తి కోసం హరికృష్ణ తన సొంత బావ అయిన వ్యవసాయ అధికారి శ్రీహరిని హత్య చేసినట్లు వెల్లడైంది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరికృష్ణ కుటుంబంతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కాగా.. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బుచ్చిరెడ్డిపాలెం సీఐ, ఎస్ఐలను నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సస్పెండ్ చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన 23 మంది సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. జూన్ 15న బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయాధికారి శ్రీహరిని తన బావమరిది హరికృష్ణ కారులో పెంచలకోనకు తీసుకెళ్లారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో శ్రీహరి మృతిచెందారు. గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరించారు. ఆయన శరీరంపై గాయాలున్నట్లు మృతుడి బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ మాతంగి శ్రీనివాసరావు పరిశీలించి వెళ్లిపోయారు. కేసు నమోదుగానీ, అనుమానితులను విచారించడంగానీ చేయలేదు. తన భర్త హత్యకు గురయ్యారని శ్రీహరి భార్య లావణ్య పీజీఆర్ఎస్‌లో జులై 6న ఫిర్యాదుచేశారు. దీనిపై ఎస్పీ అజిత.. విచారణ చేయాలని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావును ఆదేశించారు. కుక్కలను చంపే ఇంజెక్షన్లు ఇచ్చి బావమరిది హరికృష్ణ.. ఆస్తికోసం శ్రీహరిని చంపేసినట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఇదే కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై బుచ్చిరెడ్డిపాళెం పీఎస్‌లోని సిబ్బంది 23 మందినీ ఒకేసారి జిల్లా ఎస్పీ బదిలీ చేశారు. సీఐను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వీఆర్‌కు పంపిస్తూ ఆదేశాలిచ్చారు.

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993